క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌కు మద్దతుగా తీర్మానం



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ముదిరాజ్ కులస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాజిరెడ్డికి మద్దతుగా ఉండి గెలిపిస్తామని తీర్మానించారు. నాయకులు బాలయ్య, దీకొండ శ్రీనివాస్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు

డిచ్‌పల్లి: మండలంలోని అమృతాపూర్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో పెద్దమ (వనదుర్గాదేవి) ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గ్రామదేవతలకు జలాభిషేకం



బాల్కొండ: సహకార సంఘం ఆధ్వర్యంలో ముప్కాల్ మండలం నాగంపేట్‌లో ఆదివారం గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. ముందుగా పవిత్ర గోదావరికి కాలినడకన వెళ్లి గంగా జలాలను తీసుకువచ్చారు. గ్రామంలో వలగొడుగు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సహస్రార్జున జయంతి



ఆర్మూర్‌టౌన్: క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చిన్నబజర్‌లో ఉన్న లక్ష్మీనారాయణ మందిరంలో సహస్రార్జున జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గోలబంగ్లా నుంచి సహస్రార్జున ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. క్షత్రీయ కులస్తులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో క్షత్రీయ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు మదన్‌మోహన్, బరాడ్ గంగామోహన్, సభ్యులు, క్షత్రీయులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగిస్తామన్నారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్షలు



బోధన్: బకాయి వేతనాలు చెల్లించి తమను ఆదుకోవాలనే డిమాండ్‌తో ఎన్డీఎస్‌ఎల్ ప్రధానగేటు ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నాటికి రిలే దీక్షలు 107వ రోజుకు చేరాయి. కార్మికులు లింగంగౌడ్, భావన, రుషి దీక్షలో కూర్చున్నారు. ఫ్యాక్టరీ మూతపడి తొమ్మిదేళ్లు పూర్తి కావొస్తున్నా.. ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీ భాగస్వామ్యంతో ఉన్న యాజమాన్యం బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఫ్యాక్టరీకి సంబంధించిన కోట్ల విలువైన భూములను అమ్మి సొమ్ము చేసుకుందామని యాజమాన్యం ప్రయత్నాలు చేస్తోందని, తమ వేతన బకాయిల సమస్య పరిష్కరించకుండా ఆస్తులు అమ్ముతామంటే సహించబోమన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యం



నగరంలో ధన్‌పాల్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు



ధన్‌పాల్‌తో సెల్ఫీ దిగుతున్న మహిళలు

- నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా
- నగరంలో జోరుగా ఎన్నికల ప్రచారం

సుభాష్‌నగర్: అన్ని వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని పార్టీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 6వ డివిజన్ వినాయక్‌నగర్‌లో ఆదివారం ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు, మహిళలు అడుగడుగునా మంగళహారతులు, గజమాల, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ధన్‌పాల్‌తో సెల్ఫీ దిగేందుకు మహిళలు, యువకులు పోటీపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, అందుకు పసుపుబోర్డు ప్రకటన, అయోధ్య రామమందిర నిర్మాణమే నిదర్శనమన్నారు. ఇటీవల అమిత్ షా ప్రకటించిన బీజేపీ మేనిఫెస్టో చూసిన తర్వాత బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందన్నారు. డిగ్రీ విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని ప్రకటించిందని, వృద్ధులకు ఉచిత కాశీ, అయోధ్య యాత్ర అని పేర్కొన్నారు. పుట్టిన ఆడ పిల్లలకు రూ.2లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్, ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా 4 సిలిండర్లు, ఏడాదికి రూ.10లక్షల హెల్త్ ఇన్స్యూరెన్స్, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, పక్కా ఇళ్లు ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. ఉచిత విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. కరపత్రాలు పంచుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు, కార్పొరేటర్లు కొత్త వేణు, శ్రీనివాస్, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం, న్యాలం రాజు, మంచాల జ్ఞానేందర్, బంటు వైష్ణవి, పంచరెడ్డి లావణ్య, ప్రవళిక శ్రీధర్, ఇందిరా వినోద్, మాస్టర్ శంకర్, ఇల్లెందుల మమతా ప్రభాకర్, ఎర్రం సుధీర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ పోటీనే కాదు

- నగరాభివృద్ధికి తోడ్పడుతా
- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ



మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

ఖలీల్‌వాడి: బీఆర్‌ఎస్, బీజేపీ తమకు పోటీనే కాదని, తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేవన్నారు. అర్బన్ బీఆర్‌ఎస్ అభ్యర్థిపై కమీషన్లు, అవినీతి ఆరోపణలు ఉండగా, బీజేపీ అభ్యర్థికి బిజినెస్‌లు మాత్రమే తెలుసన్నారు. అందుకే ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలను విలువ లేకుండా చేశారన్నారు. తాను గెలిస్తే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్, బస్తీ దవాఖానాలు, విద్యా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. తన హయాంలో కామారెడ్డిలో ఇందిరా గాంధీ స్టేడియం నిర్మించానని, పట్టణానికి మంచినీరు అందించినట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశానని పేర్కొన్నారు. కొంతమంది కావాలని తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 100 ఆలయాలు నిర్మించానని చెప్పారు. తనకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు.

అవినీతిపరులపై చర్యలు తీసుకుంటాం



స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మహిళలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని 28, 50 డివిజన్ భవాని నగర్ చౌరస్తా వద్ద ఆదివారం ఆయన కార్నర్ మీటింగ్‌లో ప్రచారం చేశారు.షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దళితులను దళిత బంధు పేరుపై మోసం చేశారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే దళిత, బీసీ బంధు వచ్చిందని, వారి నుంచి 30 శాతం కమిషన్ తీసుకున్నారన్నారు. బీజేపీ అబద్ధాలు చెబుతూ యువతను రెచ్చగొట్టి వాళ్ల భవిష్యత్‌ను నాశనం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఆదరించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి



మెంట్రాజ్‌పల్లిలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



చంద్రాయన్‌పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి

- నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల్లో ఉండి అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి, నాకాతండా, ఒడ్డెర కాలనీ, అమృతాపూర్ గ్రామాల్లో ఆదివారం బాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు మంగళహారతులు, బోనాలు, చేపల వలలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మితే నిండా మునుగుతామని, ఆరు గ్యారంటీలు పచ్చి మోసమన్నారు. దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ పాలనను పోగొట్టుకోవద్దని సూచించారు. నాకాతండాలో జగదాంబ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు పూజలు నిర్వహించారు. అమృతాపూర్ ఒడ్డెర కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రూరల్ ఇన్‌చార్జి వీజీగౌడ్ మాట్లాడుతూ.. బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, దండుగుల సాయిలు, నారాయణరెడ్డి, కృష్ణ, మోహన్‌రెడ్డి, పద్మారావు, నర్సయ్య, యూసుఫ్, సాయిలు, సాయినాథ్, అమీర్, జాకీర్, చింతమహేష్, ఫైజల్ పాషా, సర్పంచ్ తారాసింగ్, ఉప సర్పంచ్ రాజలింగం పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి తండా, ఎత్తుతండా, దేవితండా, గండితండా, చంద్రాయన్‌పల్లి గ్రామాల్లో రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి వారికి అధికారం ఇస్తే ప్రజలు అన్ని రంగాల్లో అంధకారంలోకి వెళ్లడం ఖాయమని అన్నారు. ఇక్కడ గొప్ప హామీలు ఇస్తున్న కాంగ్రెస్ కర్ణాటకలో ఎందుకు ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీలు సుమనరెడ్డి, బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, అంజయ్య, దాసు, కుమార్, రఘు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, భూపతిరెడ్డి



ధర్మారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారం(బి), బర్ధిపూర్, ఆరేపల్లి, దూస్‌గాం గ్రామాల్లో ఆదివారం భూపతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భూపతిరెడ్డికి మహిళలు బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ నుంచి 50 మంది కార్యకర్తలు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆరేపల్లిలో ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు రూ.32వేలు ఎన్నికల ఖర్చు కోసం భూపతిరెడ్డికి అందజేశారు. నాయకులు కాటిపల్లి నగేష్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, అమృతాపూర్ గంగాధర్, వాసుబాబు, ఎంపీటీసీ చాకటి రాజమణి మురళి, శ్రీనివాస్, ధర్మాగౌడ్, శ్యాంసన్, బాబీ, పిచ్చయ్య, యాదయ్య, దేవకరుణ పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డితో కలిసి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చవాన్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అశోక్‌చవాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నరు. నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎల్లయ్య, శేఖర్‌రెడ్డి, అబీదా, పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ సర్పంచ్ గంగాప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు వార్డుసభ్యులు, 60 మంది బీఆర్‌ఎస్ నాయకులు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పార్టీ విజయం కోసం పని చేయాలని కోరారు. కిరణ్ రావు, శ్యాం, నర్సయ్య, రవి, గంగాధర్, మురళీ, దినేష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మోపాల్: మండలంలోని మంచిప్ప శివారులోగల గండి మైసమ్మ ఆలయంలో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్రాబాద్ తండాలో జెడ్పీటీసీ కమలా నరేష్ సోదరి వివాహానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా కోతకాల పండుగ



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం కోతకాల పండుగ ఘనంగా నిర్వహించారు. పాస్టర్ దినకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నిజామాబాద్ సీఎస్ఐ చర్చి సహ గురువు రెవరెండ్ ప్రకాష్ ప్రత్యేక దైవ సందేశం అందించారు. రైతులు తాము పండించిన పంటలో దశమ భాగం మొక్కుబడులు చెల్లిస్తూ కృతజ్ఞతగా జరిపే పండుగ కోతకాల పండుగ అని పాస్టర్ తెలిపారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం రాబోయే ఎన్నికల్లో మతతత్వ పార్టీలను ఓడించాలని పిలుపునిస్తూ కరపత్రాలను సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఆవిష్కరించారు. నాయకుడు పిట్ల రామకృష్ణ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని, దాన్ని అనుసరిస్తున్న బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని ప్రజలను కోరారు. నాయకులు లింబాద్రి, కిషోర్, రాజేశ్వర్, రాములు, రాజన్న, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తాటిపల్లి, చీమన్‌పల్లి, పందిమడుగు, దుప్య తండా, పాకాల, గోప్యనాయక్ తండా, వర్జన్ తండా, తూంపల్లి, కొండాపూర్, గోప్య తండా, సర్పంచ్‌తండాల్లో ప్రచారం చేస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,600	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,720	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
జిల్లినుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి -10.30,4.25 మంగళవారం -1.30,7.30, 10.20
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-12.40,7.15 మంగళవారం(తెలుగు)-4.05,10.40
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00
స్క్రీన్-3	జనం(తెలుగు)-11.00 సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40 అన్వేషి(తెలుగు)-5.00 మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05 స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00 కోడా కోలా(తెలుగు)-7.50
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



సిరికొండ మండలంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్, హుస్సేన్‌నగర్, రావుట్ల, కొండాపూర్, తూంపల్లి, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, న్యావనంది, గడ్కోల్, మైలారం, కొండూర్, తాళ్లరామడుగు, తాటిపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో పాటు ఆరు గ్యారంటీల గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. 30న జరిగే ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు బాకారం రవి, సంతోష్‌నాయక్, మోహన్, జీవన్, జగన్, శ్రీధర్, సంతోష్ నాయక్, గంగారెడ్డి, జాఫర్, మల్లేష్, సంతోష్, రమేష్, ప్రసాద్, గంగారెడ్డి, భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్, సాయారెడ్డి, లింబాద్రి, నరేందర్, నర్సింగ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.



నగరంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్పొరేటర్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా నాయకత్వంలో నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



మనోహరాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.